

ఆంధ్రకు వెళ్లే నీటిని ఆపాలి 5

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 22 ఫిబ్రవరి, 2025 | పేజీలు : 6

# మాత శిశు మరణాలు సంభవిస్తే చర్యలు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి వైద్యాధికారులకు ఆదేశం



**ప్రజాపక్షం/నల్లగొండ:** మాతా, శిశు మారణాలను తగ్గించడంలో భాగంగా మాతా, శిశు మరణాలు సంభవించడానికి గల కారణాలను విశ్లేషించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వైద్యాధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో మాతా, శిశు మరణాలపై సమీక్ష నిర్వహించారు.జిల్లాలో మాత ,శిశు మరణాలను అరికట్టడంలో అంగన్వాడి, ఆశాలది కీలక పాత్ర అని చెప్పారు. అనారోగ్యం కారణంగా మరణాలు సంభవించినప్పుడు వైద్యులు, నర్సులు ,మెడికల్ సహాయం అవసరం అవుతుందని, అయితే అవగాహన లోపం , పౌష్టికాహార లోపం, నిర్లక్ష్యం వంటి కారణాలవల్ల మాత , శిశు మరణాలు సంభవిస్తే సరైన విధంగా వారికి అవగాహన కల్పించకపోవడం వల్లనే మరణాలు సంభవిస్తున్నాయని అర్థం వస్తుందని తెలిపారు. ఈ విషయంలో అంగన్వాడీ,ఆశలు కీలక పాత్ర పోషించాలని కోరారు. దేవరకొండ ప్రాజెక్టుపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, సిడిపివోలు ప్రతినెల ఆశా ,అంగన్వాడీలతో సమావేశాలు నిర్వహించి గర్భిణీస్త్రీలకు అన్ని విషయాల పట్ల కౌన్సిలింగ్ ఇవ్వాలని, ప్రత్యేకించి వైద్య పరీక్షలు, పౌష్టికాహారం, తీసుకోవాల్సిన ఇతర జాగ్రత్తలపై తెలియజేయాలని, మహిళ గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం వరకు, అలాగే ప్రసవం అయిన తర్వాత బిడ్డకు పాలు పట్టడం వరకు ఏం చేయాలో స్పష్టంగా తెలియజేయాలి అన్నారు. ఇకపై ఎక్కడైనా మాత శిశు మరణాలు సంభవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ వందన ,డాక్టర్ స్వరూపరాణి, డాక్టర్ కల్యాణ చక్రవర్తి ,వైద్యాధికారులు, సిడిపిఓలు,ఆశ, అంగన్వాడీ తదితరులు తదితరులు ఉన్నారు.

# ఆరు నెలల్లోనే గర్భిణీకి డెలివరీ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆరు నెలల గర్భిణీకి డెలివరి చేసి జ్యోతి ఆసుపత్రి వైద్యులు బిడ్డకు ప్రాణం పోశారు. శుక్రవారం ఆసుపత్రిలో వైద్యులు జీవనజ్యోతి, అమూల్య, రమేష్, వేణుగోపాల్‌రావులు మాట్లాడుతూ నల్లగొండ మండలంలోని చిన్నసూరారం గ్రామానికి చెందిన ఏర్ల అశోక్, రమ్యల దంపతులకు రెండవ కాన్పులో మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతి ఆసుపత్రిలో చూపించుకుంది. ఆరు నెలల గర్భంలోనే పురిటి నొప్పులు రావడంతో జ్యోతి ఆసుపత్రికి రాగా 14డిసెంబర్ 2024న నార్మల్ డెలివరి చేశారు. ఆడపిల్ల పుట్టగా అన్ని అవయవాలు ఉన్నప్పటికీ అవయవాల స్పందన లేకపోవడంతో 69 రోజుల పాటు ఆసుపత్రిలోనే ఉంచి వైద్య సేవలు అందించారు. పుట్టిన బేబి 850 గ్రాములు ఉందన్నారు. 69 రోజులు ఆసుపత్రిలో వైద్య సేవలు అందించిన తరువాత ఇప్పుడు 1.40కేజీల బరువు ఉందని, ఆధునీక పరికరాలతో మెరుగైన వైద్య సేవలు అందించడం వల్ల బేబీ ఇప్పుడు ఫీడింగ్ తీసుకుంటుందన్నారు. వైద్యానికి బేబీ సహకరించిందని, అన్ని అవయవాలు పనిచేస్తున్నాయని అన్నారు. తక్కువ నెలలో పుట్టిన పాపలు చాలా తక్కువగా బతుకుతారని, మా ఆసుపత్రిలో వైద్యులు అందించిన సేవలకు ఆ బేబీ ప్రాణాలు పోసుకుందని తెలిపారు. బీబీ ప్రాణాలు కాపాడడంతో తమకు ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. దీనికి తల్లిదండ్రుల సహకారం ఉందన్నారు. బేబీ ఆరోగ్యం నిలకడగా ఉందని శుక్రవారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. డెలివరి అయినప్పటి నుంచి 69రోజులపాటు వైద్య సేవలను పూర్తిగా ఆరోగ్యశ్రీలో చేసినట్లు ఆరోగ్యశ్రీ ఇన్‌చార్జి బషీర్ తెలిపారు. ఈ వైద్య సేవలకు రెండు దఫాలుగా రూ.1.40లక్షలు మంజూరయ్యాయని అన్నారు. బేబీతో పాటు తల్లిదండ్రుల సౌకర్యాలు, భోజనం అందించామన్నారు.



# వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని సోలిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేమురి కృష్ణ గౌడ్ కూతురు వినీషా రవీందర్ గౌడ్‌ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్, మాజీ జెడ్పిటిసి సభ్యులు చిర్ల రాజేశ్వర్ యాదవ్, మాజీ ఎంపిటిసి రామస్వామి, మాజీ సర్పంచ్ రెడ్డి నాయక్, ఉపేందర్ యాదవ్, మొలుగు బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# సిఎం పర్యటన సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఏర్పాట్లు

**ప్రజాపక్షం/యాదాద్రి:** ఈ నెల 23న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యాదాద్రి భువనగిరి జిల్లాలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి బంగారు విమాన గోపురం మహా కుంబాభిషేకం సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమానికి విచ్చేస్తున్న సందర్భంగా అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ హాలులో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్, రెవెన్యూ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, దేవాదయ శాఖ, అర్ అండ్ బి, ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఎక్సైజ్, మత్స్య శాఖ, వైద్య శాఖ, మిషన్ భగీరథ, ట్రాన్స్ కో, డిపిఆర్ఓ, సివిల్ సప్లై, వ్యవసాయ శాఖ, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు, శాంతి భద్రతలు, పూర్తి స్థాయిలో పోలీస్



బందోబస్తును పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను, అగ్నిమాపక పరికరాలను సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను, రోడ్ల మరమ్మత్తుల పనులను అర్ అండ్ బి, అధికారులు, శానిటేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా పంచాయితీ శాఖ, ఈ ఏర్పాట్లన్నీ ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, భువనగిరి ఆర్డీఓ కృష్ణ రెడ్డి, సీఈఓ శోభారాణి, ట్రాఫిక్ ఎసిపి ప్రభాకర్ రెడ్డి, డిఆర్డిఏ నాగిరెడ్డి, ఏ.ఓ జగన్మోహన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# పకడ్బందీగా పది పరీక్షలు

## రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి

**ప్రజాపక్షం/యాదాద్రి :** మార్చి 21వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మినీ మీటింగ్ హాల్లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరుగుతాయని, ఈ పరీక్ష కోసం జిల్లాలో 50 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పదవ తరగతి రాసేందుకు జిల్లాలో 8,631 మంది విద్యార్థి, విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 నిమిషాల వరకు జరుగుతాయని అన్నారు. నిర్వహించే పరీక్షల నిర్వహణకు ఉదయం 8.30 గంటల వరకే విద్యార్థులు పరీక్ష



కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. సంబంధిత అధికారులు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తతో అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. ప్రశ్నాపత్రాల తరలింపులో అత్యంత భద్రత తీసుకోవాలన్నారు. విద్యార్థులు సమయానుకూలంగా పరీక్షా కేంద్రాలకు చేరే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, నిరంతరం పరీక్ష కేంద్రాలలో విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ పరిధిలో, ఎండలు ఎక్కువగా ఉన్నందున త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో శానిటేషన్ అన్ని పరీక్ష కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్లను, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రశ్నాపత్రాల కవరు శీలు తీయటం, జవాబు పత్రాలను కవరులో ఉంచి శీలు వేయడం సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతుందన్నారు. పరీక్ష అయిపోయిన తదుపరి జవాబు పత్రాలు సరిగా పార్సెల్ చేసి డిఆర్‌డిసికు ఎస్కార్ట్ ద్వారా జాగ్రత్తగా తీసుకొని వెళ్లాలన్నారు. మొబైల్ ఫోన్ అనుమతించడం జరగదు అన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ పరీక్ష కేంద్రాలలో ఆకస్మికంగా సందర్శిస్తూ పరీక్షల నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో భువనగిరి, చౌటుప్పల్ ఆర్‌డిఓలు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, ఏసిపి రమేష్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రోజా రమణి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, జిల్లా ట్రెజరీ అధికారి సంపూర్ణ,మున్సిపల్ కమిషనర్ రాజలింగం, జిల్లా వైద్య అధికారి మనోహర్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబుని విమర్శించే అర్హత జగదీశ్వర్‌రెడ్డికి లేదు

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** 9 సంవత్సరాల ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించే హక్కు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డికి లేదని మాజీ జెడ్పిటిసి సభ్యులు చీర్ల రాజేశ్వర్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడే నైతిక హక్కు జగదీశ్వర్ రెడ్డికి లేదని స్థాయిని చూసి మాట్లాడాలని అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పట్టపగలే ఇంట్లో చోరి...

### బంగారు ఆభరణాలు అపహరణ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలో గురువారం మధ్యాహ్నం పట్టపగలే దొంగతనం జరిగింది. పట్టణం లోని సీతారాంపురంకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యా యులు రషీదబేగం రోజు మాదిరిగానే గురువారం విధులకు గాను స్కూల్‌కు వెళ్లింది. గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి బంగారు ఆభరణాలు అపహ రించారు. సాయంత్రం 5గంటలకు ఇంటికి వచ్చిన రషీద ఇంటికి ప్రధాన దర్వాజ తాళం పగులగొట్టి ఉండడం, వెనుక నుంచి తలుపు తీసి ఉండడంతో గుర్తించి లోపలికి వెళ్లి చూడగా బీరువా తాళం పగుల గొట్టి అందులో ఉన్న సుమారు ఐదు తులాల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు గుర్తించి పోలీసు లకు సమాచారం అందించారు. టూటౌన్ ఎస్ఐ రాంబాబు సంఘటన స్థలానికి చేరుకోని పరిసరాలను పరిశీలించారు. నల్లగొండ నుంచి వచ్చిన క్లూస్ టీం ఆధారాలను సేకరించారు. బాదితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తు న్నట్లు సీఐ నాగార్జున తెలిపారు.

## రైతాంగ సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ మాడ్గులపల్లి:** ప్రభుత్వం రైతాంగం ఎదు ర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని తహసీ ల్దార్ కార్యాలయంలో రైతులు పెట్టుకున్న దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని, తమ సమస్యలను పరిష్క రించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నా అధికారులు పట్టిం చుకోవడం లేదన్నారు. వెంటనే అధికారులు రైతుల సమస్యలను పరిష్కరించాలని లేనట్లయితే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, పుల్లెంల శ్రీకర్, బొమ్మకంటి అంజయ్య, నాగయ్య, నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనంతుల నవీన్ రెడ్డి కాంగ్రెస్ నుండి సస్పెండ్

**ప్రజాపక్షం/మోటకొండూరు:** మోటకొండూరు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డిని జిల్లా పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు గంగపురం మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతుల నవీన్ రెడ్డి ఇటీవల పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ స్థానిక ఎమ్మెల్యే పై పిసిసి పిర్యాదు చేస్తూ నిరాదారమైన ఆరోపనలు చేస్తూ పార్టీని అప్రతిష్ట పాలు చేస్తున్నందున సస్పెండ్ చేస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మాతృభాష ద్వారానే పరభాషలు నేర్చుకోవడం సులభం




**ప్రజాపక్షం/కోదాడ:** విషయ సమాచారం అవగా హన ఆర్థం చేసుకోవడం ఇంటి బాష ద్వారానే సులభం అవుతుందని, సాహిత్య, సాంస్కృతిక, వార సత్వ అభివృద్ధి మాతృభాష ద్వారానే నేర్చుకోవడం జరుగుతుందని మండల విద్యాధికారి సలీంషరిఫ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినో త్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరభాష ఆంగ్లం వ్యామోహంలో తెలుగు మీడియం విద్యార్థులకు తెలు గులో చదవడం, రాయడం రాకపోవడం శోచనీయ మన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నాటక, జానపద నృత్యాలు, దేశభక్తి గేయాలు, కవి తలు, పాటలు, పద్యాలు పలువురిని ఆకట్టుకు న్నాయి. అంతకు ముందు తెలుగు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు మార్కేండేయ, తెలుగు ఉపాధ్యాయులు వీరబ్రహ్మాచారి, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, మీనాక్షి, బ్రహ్మానందం, రామకృష్ణ, బడుగుల సైదులు, ఎండి ముక్తార్, రాణి, సునీల, సరిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుకు సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై అవగాహన



**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్):** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థు లకు శుక్రవారం సైబర్ నేరాలు, డ్రగ్స్, మత్తుపదా ర్థాలు, రోడ్డు ప్రమాదాలపై పోలీసుల కళాబృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మండల ఎస్ఐ గోపికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్నేట్‌ను తమ చదువులకు ఎంతఅ యితే ఉపయోగపడుతుంతో అంతే వాడుకోవాల న్నారు. దాన్ని దుర్వినియోగం చేసుకోవద్దని సూచిం చారు. సైబర్ నేరగాళ్ళతో జాగ్రత్తగా ఉండాలని, తమ వ్యక్తిగత వివరాలు, ఎంటిఎం పిన్ నెంబర్లు, బ్యాంకు ఖాతా నెంబర్లు, ఓటిపిలను ఇతరులకు చెప్ప వద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే 1930, మహిళలు, విద్యార్థుకు వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మత్తుపదార్థాలు డ్రగ్స్, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాల న్నారు. వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, మైనర్లు వాహనాలు నడపవద్దని సూచించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఎస్ఓ మణెమ్మ, హెడ్ కానిస్టేబుల్ మురళిధర్ రెడ్డి, కళాబృందం ఇన్‌చార్జీ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, నాగార్జున, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానవాళికి ఎర్రజెండా దిక్సూచిగా నిలిచింది



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ప్రపంచ మానవాళికి ఎర్రజెండా దిక్సూచిగా నిలిచిందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మలకలపల్లి రాములు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్‌లో ఏర్పాటు చేసిన రెడ్ బూక్ డే సందర్భంగా సిపిఎం పార్టీ 24వ మహాసభ రాజకీయ తీర్మానం, ముసాయిదా, సమీక్ష నివేదికపై నిర్వహించిన సామూహిక అధ్యాయనం చర్చవేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ మానవాళికి విముక్తి చూపించేది ఎర్రజెండానే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు అధ్య క్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, జిల్లపల్లి నరసింహారావు, మేకనబో యిన శేఖర్, దనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, వల్లపుదాసు సాయికుమార్, పిండిగా నాగ మణి, కృష్ణారెడ్డి, లింగయ్య, అంజయ్య పాల్గొన్నారు. **తుంగతుర్తిలో:** తుంగతుర్తి పట్టణంలో శుక్రవారం రెడ్ బుక్ డే సందర్భంగా ఎంవిఎన్ భవన్‌లో సిపిఎం 24వ మహాసభ, రాజకీయ సమీక్ష, ముసాయిదా తీర్మానాలపై చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి మాట్లాడుతూ ప్రపంచంలో దోపిడి, పీడన, వివక్షత, అణచివేత, ఆర్థిక సమానతలు ఉన్నంత కాలం కమ్యూనిజం అజేయంగా నిలుస్తుదన్నారు. జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, మండల కార్య దర్శులు పోలోజు సైదులు, గుమ్మదవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు ముత్తయ్య, దేవరాజు, కూసు సైదులు, వజ్జె సైదులు, దీకొండ ఉపేందర్, వనం సోమన్న, టీక్య, మధు పాల్గొన్నారు.

## మాతృభాషా వేడుకలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని కాకతీయ హైస్కూల్‌లో గురువారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు, భరత నాట్యం, పిట్టలదొర, దేశభక్తి, తెలంగాణ సంస్కృతి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా పాఠశాల డైరెక్టర్ చీదళ్ల వెంకట్, ప్రిన్సిపాల్ సతీష్‌లు మాట్లాడుతూ మాతృభాషా వల్ల అనేక లాభాలు ఉన్నాయని ఆయన వివరించారు. పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించి భవిష్యత్తులో మాతృ భాషను ముందు తరాలకు అందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడుతాయని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## వ్యక్తిగత ప్రమాద బీమా పథకం ప్రతి కుటుంబానికి ధీమా

**ప్రజాపక్షం/మునగాల:** వ్యక్తిగత ప్రమాద బీమా పథకంతో ప్రతి కుటుంబానికి ధీమా అని, ఏడాదికి 550 రూపాయలు ప్రమాద బీమా చేయిస్తే ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే ఆ కుటుంబానికి 10 లక్షల ఆర్థిక బరోసా పొందుతారని ఐపిపి యం. మేనేజర్ మణి కంఠ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గణపవరం ఫ్లై ఓవర్ కింద మునగాల తపాలశాఖ ఆధ్వర్యంలో ప్రమాద బీమాపై అవగాహన సదస్సు నిర్వహించారు. 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల లోపు వారు ఎవరైనా పాలసి చేయించుకోవాలని, ఏదైనా సమాచారం కావాల్సి వస్తే మునగాల తపాల శాఖ కార్యాల యంలో సంప్రదించాలని కోరారు. ఎస్‌పి యమ్ దయాకర్, బిపి హరిప్రసాద్, రామనర్సయ్య, నాగార్జున బ్రహ్మాచారి, నరేష్, ముని, మోతిలాల్, సందీప్, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## కాల్వపల్లి బేతెస్థ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల కేంద్రం ఆవాసం కాల్వపల్లి బేతెస్థ మినిస్ట్రీస్ చర్చి 8వ వార్షికోత్సవాన్ని వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్‌కరుణశ్రీలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి పాస్టర్ సిహెచ్ శ్యాంప్రసాద్ మాట్లా డుతూ క్రీస్తూ ప్రేమను అందరికి పంచడంలో బేతెస్థ ముందు వరు సలో ఉందన్నారు. అనంతరం క్రైస్తవులకు ప్రేమ విందును ఏర్పాటు చేశారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్య క్షులు రెవ. డాక్టర్ మీసా దేవసహాయం, సీనియర్ పాస్టర్ తలకప్పల దయాకర్, డాక్టర్ పంది మార్క్, రాజు, క్రిస్టోఫర్, నాగేశ్వర్ రావు, వీరయ్య, సత్యం, మత్తియి, ఆశీర్వాదం, హేబెల్ పాల్గొన్నారు.

## నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లు : చావ రవి

**ప్రజాపక్షం/ నల్లగొండ:** ఈ నెల 27 న జరగనున్న వరంగల్‌ఖ మ్మంనల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గం ఎన్నికలో ఉపా ధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని టిఎస్ యుటి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి కోరారు. నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లని, ఇంకెవరు గెలిచినా వారు వెంటనే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదులేనని, అప్పుడు ఓటర్ ఓడిపోతారని అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లాలోని పలు పాఠశాలలను రవి సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడారు. అనంతరం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామన్న హామీ మోడల్ స్కూల్స్, గురుకులాలు, కెజిబివిల్లో అమలు జరగడం లేద న్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, జిల్లా కార్యదర్శి గేర నరసింహ్మా, నలపరాజు వెంకన్న, తెలంగాణ పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు అంజిరెడ్డి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి నర్రా సరళ, మండల బాధ్యులు రమణ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా సామూహిక శ్రీ అనగాష్టమి వ్రతాలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని రైల్వేకాలనీ శ్రీసాయిదత్త ఆశ్రమంలో శుక్రవారం అనగాష్టమి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున దత్తాత్రేయ అభిషేకం అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకిరాముడు, విక్రమ్, వాసు, అంజిబాబు, పద్మ, భాగ్యలక్ష్మీ, సుకన్య, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## మాతృభాషా దినోత్సవం



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం చిన్నకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘణంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పొడుపు కథలు, సామెతల పుస్తకాల ప్రదర్శనను నిర్వహించారు. చిన్నపిల్లల ప్రాచీన ఆటలైన దాడి, పాము నిచ్చెన లాంటి వాటి ఆటలతో పిల్లలు సందడి చేశారు. అలాగే పిట్టలదొర, గీత కార్మికుడు, పోతురాజు, బటులు లాంటి వేషధారణలో విద్యార్థులు అలరించారు. నాటికలు, నృత్య ప్రదర్శలను విద్యార్థులు ప్రదర్శించారు. ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయురాలు గీత ప్రజావంతులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నయీమొద్దీన్, సాయిబాబ, మాధవి, నవ్య, సుశ్విత, శ్రీలత, చంద్రశేఖర్ తదతరులు పాల్గొన్నారు.

## పెద్దగట్టుపై వ్యర్థాల తొలగింపు

**ప్రజాపక్షం/చివ్వెంల:** పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఎపిడెమిక్ టీం ఆద్వర్యంలో దేవాదాయ శాఖ శానిటేషన్ సిబ్బందితో వ్యర్థాల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాలతో జాతరలో పెద్దగట్టు చెత్తచెదారంలో నిండిపోయి అపరిశుభ్రంగా మారడంతో వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నందున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ దృష్టి సారించింది. ఈ కార్యక్రమంలో ఎపిడెమలాజిస్ట్ సతీష్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ లింగారెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రమేష్, ఫైలేరియా ఫీల్డ్ సిబ్బంది వెంకయ్య, శ్రీను పాల్గొన్నారు.



## 24 నుండి మహాశివరాత్రి వేడుకలు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఈనెల 24 నుండి 27వ తేదీ వరకు మహాశివరాత్రి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు నూకా వెంకటేశం గుప్త, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్‌లు తెలిపారు. శుక్రవారం దేవాలయ ఆధ్యాత్మీక గ్రంథాలయంలో మహాశివరాత్రి పర్వదిన వేడుక ప్రచార కరపత్రాన్ని కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా శ్రీ సంతోషిమాత దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం కూడా వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 24న ఉదయం 10:15 నిమిషాలకు కళశ స్థాపనతో ప్రారంభమై 25న రుద్రహోమం, 26న మహాశివరాత్రి సందర్భంగా శ్రీ సత్యసాంబశివ స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులే స్వయంగా స్వామివారి గర్భగుడిలో ప్రవేశించి వారి స్వహస్తాలతో అభిషేకం చేసుకోవచ్చని తెలిపారు. మారేడుదళఅర్చన, మహాలింగార్జన, శివలింగాకృతితతో దీపోత్సవం, లింగోద్భవకాలాభిషేకం, ఎదుర్కొలు, శివపార్వతుల కళ్యాణం జరుగుతుందన్నారు. 27న ఉదయం 9 గంటలకు అన్నాభిషేకం, పూర్ణహూతి నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు పుష్పగిరి పీఠాధిపతి అభినవోదండ విద్యాభారతి స్వామి కరచాలముచే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణశర్మ, కమిటీ సభ్యులు కొత్త మల్లికార్జున్, తాళ్ళపల్లి రామయ్య, బెలిదే అశోక్, మనోహర్ గుప్త, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ప్రపంచ మానవాళికి ఎర్రజెండా దిక్సూచి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ప్రపంచ మానవాళికి ఎర్రజెండా దిక్సూచిగా నిలిచిందని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రెడ్ బుక్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడి, పీడన, వివక్ష, అణిచివేత, ఆర్థిక సమానతలు ఉన్నంతకాలం కమ్యూనిజం అజేయంగా నిలుస్తుందన్నారు. దేశ భవిష్యత్తును మార్చేది సోషలిజమే అన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం సాగించేది కమ్యూనిస్టులే అన్నారు. ప్రపంచ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాలను ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని ఆపాలన్నారు. గత సంవత్సరకాలంగా దేశాల మధ్య సాగుతున్న యుద్ధాలలో వేలాది మంది ప్రాణాలు కొల్పోయారని చెప్పారు. తక్షణే యుద్దాలను ఆపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రవేశ పెట్టిన హామీలను అమలు చేయాలన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి షెక్ నజీర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు వస్కుల మట్టయ్య, సైదమ్మ, పోతుగంటి కాశీ, ఏపూరి సోమన్న, మోహన్ నాయక్, భరత్, కిరణ్, శ్రీను, రాములు, వేణు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే బాలునాయక్ పూజలు

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి :** గుడిపల్లి మండలంలోని కోదండపురం గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో శుక్రవారం దేవరకొండ శాసనసభ్యుడు నేనవత్ బాలునాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేద పండితులు మంత్రోచ్చారణ నడుమ ఘన స్వాగతం పలికగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.దేవరకొండ నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని శ్రీ పద్మావతి గోదాదేవి సమేతంగా వెంకటేశ్వర స్వామిని ఈ సందర్భంగా ప్రార్థించడం జరిగింది. ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి నిరుపేదలకు అండగా నిలుస్తామన్నారు.మా ప్రజా ప్రభుత్వ ప్రయత్నానికి ఆ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించడం జరిగింది.ఆయన వెంట నల్లగొండ పార్లమెంటు కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ,పిఎసిఎస్ చైర్మన్ లు డాక్టర్ వేణుధర్ రెడ్డి,మణిపాల్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ గజ్జల వెంకటేశ్వర్ రెడ్డిమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్యగౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్,పీఏపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తెరాసత్యం రెడ్డి,ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్,బోడియ నాయక్,కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,పాల్వాయి రంగారెడ్డి, నీలం శ్రీనివాస్ యాదవ్, శీలం శేఖర్ రెడ్డి,కొర్ర రామ్ సింగ్ నాయక్,సురేష్ గౌడ్, వేమన్ రెడ్డి,నారాయణ నాయక్,వెంకటేశ్వర్లు,శివ తదితరులు ఉన్నారు.





## బాబురావుకు డాక్టరేట్ ప్రదానం

**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండల మున్సిపల్ కేంద్రానికి చెందిన బొడ్డు బాబురావుకు హైదరాబాద్‌కు చెందిన మనం ఫౌండేషన్ వారు డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు. సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులుగా బాబురావు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను ఆయన సేవలను గుర్తించిన మనం ఫౌండేషన్ వారు డాక్టరేట్‌ను గురువారం రాత్రి హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ భవనంలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రదానం చేశారు. బిసి కార్పోరేషన్ మాజీ చైర్మన్ ఒకలా భరణం కృష్ణమోహన్, విశ్రాంత న్యాయాధిపతి నేరళ్ళ మాల్యాద్రి, డాక్టర్ ఆదినారాయణ చేతుల మీదుగా ఆయన డాక్టరేట్ పట్టా అందుకున్నారు. బాబురావుకు డాక్టరేట్ రావడం పట్ల చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ అభినందనలు తెలియజేశారు.

## విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీ లోగల లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల ప్రాథమిక చిన్నారులు జూనియర్ జీనియస్ పేరుతో స్టూడెంట్స్ లీడ్ కాన్ఫరెన్స్ అనే శాస్త్ర వైజ్ఞానిక ప్రదర్శనను శుక్రవారంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీ సంఘ సేవకుడు, హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపకుడు డాక్టర్ మునీర్ అహ్మద్, పాఠశాల ప్రిన్సిపాల్ కెకె.జయరాజన్‌లు మాట్లాడుతూ ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా పిల్లల్లో శాస్త్ర, సాంకేతిక విషయాల పట్ల ఆలోచన పెరిగి, నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతుందని భవిష్యత్తులో శాస్త్రవేత్తలు అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ ప్రదర్శనలో చిన్నారులు ప్రదర్శించిన వివిధ రకాల మొక్కలు, వ్యవసాయ క్షేత్రాలు, అయోధ్య రామమందిరం, తాజ్‌మహాల్, అగ్నిపర్వతం, వాటర్ ప్యూరిఫికేషన్, జీర్ణ వ్యవస్థ, కాలుష్య నియంత్రణ, తెలుగు మాసాలు, సామెతలు వంటి ప్రదర్శనలు చూపరులు ఆకర్షించాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జెన్సి జయరాజన్, హెచ్ఎం సుజయ్‌కుమార్, యరగాని ప్రసాద్, రాధిక, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 23న సైన్స్ టాలెంట్ టెస్టు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించడానికి ఈనెల 23న సైన్స్ టాలెంట్ టెస్టును నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో టాలెంట్ టెస్టు గోడపత్రికను జిల్లా అధ్యక్షులు గోల్లమూడి రమేష్‌బాబుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఈ టెస్టును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 6 తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. సూర్యాపేట సైన్స్ ఫోరం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సౌజన్యంతో టెస్టు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి ఏలాంటి పరీక్ష ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఆసక్తిగలవారు https://forms.gle/snTrAcJvEYYDoXM67లో గుగుల్ ఫారం ద్వారా పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం 9912405371ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో టెస్టు కన్వీనర్ తల్లాడ రామచంద్రయ్య, వల్లపట్ల దయానంద్, మారం నారాయణరెడ్డి, డి నాగరాజు, సోమ రమేష్ కుమార్, బి క్రాంతి, అంకతి వెంకన్న పాల్గొన్నారు.



# చంద్రబాబును విమర్శించే హక్కు కెసిఆర్‌కు లేదు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని విమర్శించే హక్కు కేసీఆర్‌కు లేదని టీడీపీ నాయకుడు పోగుల సైదులుగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన స్తానికంగా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని, ఆయన చేసిన అభివృద్ధి వల్ల కరోనా మహమ్మారికి వ్యాక్సిన్ కనిపెట్టిన ఘతన హైద్రాబాద్ ఫార్మా కంపెనీలకు దక్కిందని అలాంటి మహా నాయకుడిని కేసీఆర్ విమర్శించే అర్హత లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి మోసం చేశారని అన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై నేడు డిండికి జిల్లా ఎస్‌పి

**ప్రజాపక్షం/డిండి;** ప్రజా సమస్యల పరిష్కారం కోరకు ప్రజల వద్దకు వెళ్ళి వారి సమస్యలు పరిష్కరించే దిశగా జిల్లా ఎస్పి అడగులేస్తున్నారు. ఆ దిశగా శనివారం డిండి పోలీస్ స్టేషన్‌లో ఉదయం 11 గంటలకు మీట్ యువర్ ఎస్పి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ హాజరుకానున్నట్లు డిండి సర్కిల్ సిఐ ఎస్. సురేష్, డిండి ఎస్ఐ రాజులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాధితుల యొక్క ఫిర్యాదులను పోలీస్ స్టేషన్లలోనే పరిశీలించి సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఉచిత కంటివైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/చండూరుః** మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంప్ ఆఫీస్ మునుగోడులో ఆదివారం నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చండూరు పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ చండూరు మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డులలో ప్రతి వార్డుకు ఒక బస్సును ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. చండూరులో కంటి సమస్యతో బాధపడే ప్రతి ఒక్కరు ఆదివారం మునుగోడులో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి తరలివెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.

# ఎంఎల్‌ఏ బాలునాయక్ అసత్య ఆరోపణలు సహించం

**ప్రజాపక్షం/డిండి;** దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అనుచరుడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణపై కొందరు పనిగట్టుకొని అసత్య ఆరోపణలు ప్రచారం చేస్తున్నారని అందులో ఎలాంటి వాస్తవం లేదని ఎంఆర్‌పిఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షులు ముదిగొండ ఎల్లేష్ మాదిగ అన్నారు. శుక్రవారం ఎంఆర్‌పిఎస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చందంపేట మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో పల్లె ప్రకృతి వనంలో పనిచేసిన కూలీల నిధులను కిన్నెర ఫౌండేషన్ తో ఖాతా తీసి అందులో జమ చేసుకొని ఆ నిధులను నిర్వీర్యం చేశారని హరికృష్ణపై చందంపేట మండలంలోని కొంత మంది దుష్టశక్తులు అవినీతి ఆరోపణలు మోపడం సమంజసం కాదని అన్నారు.ఈకార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీకాంత్, చరణ్, రాజశేఖర్, యాదయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన ఆపదమిత్ర వాలంటీర్ల శిక్షణ




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లాలో మొదటి విడతగా 12 రోజుల్లో 100 మందికి ఆపదమిత్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం జిల్లా గ్రామీణ సంస్థ నల్లగొండ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. 12 రోజులు ఇట్టి శిక్షణ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ అధికారులు, జిల్లా ఫైర్, అటవీ, వైద్య రెవిన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, మృత్య శాఖ, వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇట్టి శిక్షణలో మంటలు, వరదలు, భూకంపాలు మొదలు విపత్తులు నిర్వహణ, ప్రతిస్పందన తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రాణాపాయస్థితిలో ఉన్న వారికి రక్షించడం, ప్రధమచికిత్స చేయడం వివిధ శాఖలతో సమన్వయం చేసుకోవడం మొదలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. శిక్షణ లో భాగంగా రెండు రోజులు రెండు గ్రూపులలో (నాలుగు గ్రామాలు) కనగల్, పర్వతగిరి, మునుగోడు, పులిపలుపుల గ్రామాల సందర్శన చేయించడం పానగలు ఉదయ సముద్రంలో ఫైర్ ముత్యశాఖ ఆధ్వర్యంలో చెరువుల్లో చిక్కుకున్న వారిని రక్షించడం, ప్రాక్టికల్ గా శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణతో పాటు ఆపదమిత్ర వాలంటీర్లు అందరికీ ప్రతిరోజు హార్ట్ఫుల్ నెస్ మెడిటేషన్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి శిక్షణ కార్యక్రమం జిల్లాలో గ్రామీణ అభివృద్ధి అధికారి,ఆపద మిత్ర నోడల్ అధికారివై. శేఖర్ రెడ్డి , ప్రాంతీయ శిక్షణ మేనేజర్ డాక్టర్ ఎంసీఆర్ పి.వెంకటేశ్వర్లు, డిపిఎం మోహన్ రెడ్డి, ఏపిఎం ప్రభాకర్, డి.పి. ట్రైనర్ విష్ణువర్ధన్, జయ,వెంకన్న, జెఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ మంజూరు



**ప్రజాపక్షం/నందికొండ:** స్ధానిక మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల కళాశాలలో శుక్రవారం బిగ్ బ్రదర్ ఫౌండేషన్ వారి సహకారంతోసుమారు 20 వేల రూపాయల గ్రంథాలయ సామగ్రి, 10 వేల రూపాయల విలువైన పుస్తకాలతో గ్రంథాలయాన్ని ప్రారంభించగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ సహకారంతో కళాశాలకు ఎన్ఎస్ఎస్ యూనిట్ ను మంజూరు చేశారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి ముఖ్య అతిథిగా పాల్గొని దేశానికి, సమాజానికి సేవ చేయడంలో ఎన్ఎస్ఎస్ పాత్ర విద్యార్థుల ప్రాధాన్యతను గురించి వివరించారు.ఆ తరువాత ఎన్ఎస్ఎస్ యూనిట్ మంజూరు పత్రాన్ని ప్రధానాచార్యులు మాధవి లతకు అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాలకు గ్రంథాలయ సౌకర్యం చేకూరడం వలన విద్యార్థులు జ్ఞాన సముపార్జనకు ఉపయోగపడుతుందని, అలాగే ఎన్ఎస్ఎస్ యూనిట్ మంజూరు చేయటంతో విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతతో పాటు తమ మూర్తిమత్వాన్ని పెంపొందించుకుంటారని అన్నారు. గ్రంథాలయ ఏర్పాటుకు సహకరించిన బిగ్ బ్రదర్ ఫౌండేషన్ కి, ఫౌండేషన్ మెంబర్ శివ నాయక్ ,ఎన్ఎస్ఎస్ యూనిట్ మంజూరు చేసిన ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి,ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏటిపి హనుమంతు, లైబ్రేరియన్ అజయ్ చంద్ర , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రఘువీర్, కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ సిబ్బందికి దిశా నిర్దేశం



**ప్రజాపక్షం/మర్రిగూడ:** నర్సరీ ప్లాంట్ల ను పగడ్బందీగా పెంచాలని ఎప్పటికప్పుడు షిఫ్టింగ్ చేస్తూ కలుపు తీస్తూ ప్రతిరోజు వాటర్ చేయాలని డిఆర్‌డిఓ పిడి శేఖర్ రెడ్డి అన్నారు. మండలములోని లెంకలపల్లి గ్రామంలో నర్సరీ ప్లాంటును అయన సందర్శించి ఉపాధి హామీ సిబ్బందికి తగు సూచనలు చేశారు. నర్సరీలలో పని చేసే కూలీలకు డబ్బులు వెంటనే చెల్లించాలని చెప్పారు. ఉపాధి హామీ కూలీలకు గ్రామాలలో రోజుకు ఐదు గంటలు పని చేపించి 300 రూపాయలు వచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి హామీ లో గతంలో సీసీ రోడ్లు వేసిన వారికి డబ్బులు మంజూరైనందున బిల్లులు ఇప్పించాలని పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు. గ్రామాలలో మరుగుదొడ్లు లేనివారి జాబితా ను తయారుచేసి ఎండిఓకు అందించాలన్నారు. ప్రతి గ్రామంలో 100 కూలీలు తగ్గకుండా ఉపాధి హామీ పనికి వచ్చే విధంగా ఉండాలని అన్నారు. ఈ ప్రాంతమంతా డ్రా టు ఏరియా కావటంతో నీరు నిలువ ఉంచే ఫారం ఫండ్స్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారి సి జి మున్నయ్య. మండల పంచాయతీ అధికారి, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# జెరిపోతుల భిక్షమయ్యకు ఘనంగా నివాళులు



**ప్రజాపక్షం/చండూరుః** సిపిఎం చండూరు మండల కార్యదర్శి జేరిపోతుల ధనుంజయ్య గౌడ్ తండ్రి కామ్రేడ్ జేరిపోతుల భిక్షమయ్య గురువారం సాయంత్రం మరణించారు. శుక్రవారం సిపిఎం రాష్ట్ర కమిటీ కభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి తుమ్మలపల్లి గ్రామంలో బిక్షమయ్య మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, పార్టీ నాయకులు నాంపల్లి చంద్రమౌళి, మొగుదాల వెంకటేశం , మల్లం మహేష్ , లింగయ్య, వెంకటేశ్వర్లు, పగిళ్ల బిక్షం, నల్లగంటి లింగస్వామి, కత్తుల సైదులు , నాగరాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




# బ్యాంకు ఉద్యోగుల నిరసన

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** యూఎఫ్‌బియూ పిలుపు మేరకు బ్యాంకు యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ వేతన సవరణ ఒప్పందంలో ఉద్యోగులకు ఇప్పటివరకు చేయలేదని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకులో సిబ్బంది కొరత ఉందని, అన్ని కేడర్ల నియామకాలు చేయాలని అన్నారు. బ్యాంకులో టెంపర్ వారి గా పనిచేస్తున్న ఉద్యోగులను పర్మిట్ చేయాలని, ఔట్సోర్సింగ్ విధానం రద్దు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చినట్లు వేతనం ఇవ్వాలని తక్షణమే తమ డిమాండ్లను కోరారు. 24 25 ధర్నాలు చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో యూఎఫ్‌బియూ జిల్లా కన్వీనర్ కత్తుల ఈశ్వర్ కుమార్, సెక్రటరీ శ్రామిక్, సుమన్, శ్రవణ్, ప్రవీణ్, వెంకట్ రామ్,యాదయ్య,స్వాతి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ అందుబాటులో రైతు సహకార సంఘం



**ప్రజాపక్షం/ నాంపల్లి:** రైతులందరికీ రైతు సహకార సంఘం అందుబాటులో ఉండి విత్తనాలు, ఎరువులు, అనేక రకాల లోన్లను అందజేస్తుందని రైతు సహకార సంఘం చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు సహకార సంఘం కార్యాలయంలో రైతులకు యూరియా,క్రాప్ లోన్స్ అందజేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజలకు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రజా పాలన సాగుతుందని రైతులకు పెట్టుబడికి క్రాప్ లోన్స్ 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని మరి కొంతమందికి ఇచ్చే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ వెంకట్ రెడ్డి, హరీష సహకార సంఘ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# మాతృభాషతోనే మనోవికాసం

**ప్రజాపక్షం/నల్లగొండ(నకిరేకల్):** శిశువు మనోవికాసానికి, భావ వినిమయానికి మాతృభాషకు మించిన సాధనం లేదని నకిరేకల్ మండల విద్యాధికారి మేక నాగయ్య అన్నారు. మండలంలోని తాటికల్ ఉన్నత పాఠశాలలో జరిగిన అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పాఠశాలలో తెలుగు భాష పై విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించారు. పాఠశాలలో నిర్వహించిన బాల సభ అందరినీ అలరించింది. బాల సభకు పొల్లెగోని నాగసాయి అధ్యక్షత వహించగా ప్రముఖ కవి అవుసుల భాను ప్రకాష్ రాసిన ట్రెండింగ్ పద్యాలు పుస్తకాన్ని ఆకిటి ఆశ్రిత ఆవిష్కరించింది. ఆరవ తరగతి విద్యార్థి మేడ శశివర్ధన్ పుస్తక సమీక్ష చేశారు. వక్తలుగా విద్యార్థులు అనేక విషయాలను వివరించారని ఎంఈఓ కొనియాడారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ బాల సభలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని సభాకంపాన్ని తొలగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర, మార్త రాములు, డాక్టర్ సాగర్ల సత్తయ్య, నర్రా వెంకటరెడ్డి నూకల





## వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్** : భువనగిరి పట్టణం అర్బన్ కాలనీకి చెందిన కుంచం రాజు వివాహం భువనగిరి ఏఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం జరిగింది. ఈ వివాహానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆవేస్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు ఎడ్ల శ్రీనివాస్, నరసింహ చారి, అంది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన ఎలిమినేటి సందీప్ రెడ్డి



**ప్రజాపక్షం/భువనగిరి:** ఘట్కేసర్ రాక్ ఎంక్లేవ్‌లో మోటకొండూర్ మండలం అమ్మనబోలు గ్రామం వాస్తవ్యులు సాయిరెడ్డి మహేందర్ రెడ్డి కుమార్తె వివాహ జరిగింది. ఈ వివాహానికి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు ఎలిమినేటి సందీప్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పడాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ సుధీర్ రెడ్డి, శ్రీనివాస్, రాములు, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామంలో ఇటీవల మరణించిన ఆశపోగు నరసింహ కుటుంబానికి శుక్రవారం సామ మధుసూదన్ రెడ్డి, సామా మోహన్ రెడ్డిల ఫౌండేషన్ ద్వారా రూ.5 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గూగులోతు శ్రీహరి, పెద్దిరెడ్డి యాదగిరి, బోయిని రాజు, పెద్దిరెడ్డి వినోద్, శనిగారం రమేష్, భీమగోని దేవయ్య, పెద్దిరెడ్డి కిష్టయ్య, చెక్క కుమార్, ధీరావత్ సందీప్, గుగులోతు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జగదీష్‌ను పరామర్శ

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ బొల్లారం జగదీష్‌ను శుక్రవారం నాగారంలోని హాస్పటల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా జగదీష్ ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకుని, మనోధైర్యాన్ని కల్పించారు.



# కల్తీ ఆహార పదార్థాలపై తరచూ దాడులు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** హోటల్లు, రెస్టారెంట్లు, మాల్స్, చిన్న చిన్న బడ్డీ కోట్లు తదితర ప్రదేశాలలో కల్తీ ఆహార పదార్థాల వల్ల ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచూ దాడులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో నిర్వహించిన జిల్లా స్థాయి ఆహార భద్రత సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చికెన్ విషయంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం ఫుడ్ సేఫ్టీ అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి సంయుక్తంగా పనిచేయాలని అన్నారు.ఈ విషయంపై ఫుడ్ సేఫ్టీ జోనల్ అధికారి జ్యోతిర్మయి మాట్లాడుతూ ఇప్పటివరకు అభద్రత ఆహార పదార్థాలను వినియోగించినందుకుగాను జిల్లాలో 16 కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.జిల్లాలో కేజీబీవీలు, అంగన్వాడీలు జిజిహెచ్ తదితర సంస్థల్లో పెద్ద ఎత్తున విద్యార్థులకు, పేషెంట్లకు భోజనం సరఫరా చేస్తున్నారని అప్పుడప్పుడు వీటన్నిటిని తనిఖీ చేయాలని, అలాగే హాస్టల్లు ఇతర భోజనం సరఫరా చేసే అన్ని చోట్ల తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు.ఇకపై తరచు ఫుడ్ సేఫ్టీ మీటింగ్ లు నిర్వహించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, ఎవరైనా కల్తీ ఆహార సరుకులు, ఆహారాన్ని అమ్మిన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలలో అలాంటి వస్తువులు వాడకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, మరొకరు అలాంటి వాటికి పాల్పడకుండా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని ఆమె ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, వ్యవసాయ శాఖ జెడి శ్రావణ్, డిఈఓ బిక్షపతి, ఎస్‌బి డిఎస్‌పి రమేష్, డాక్టర్ కళ్యాణ చక్రవర్తి పాల్గొన్నారు.

# భూ రిజిస్ట్రేషన్‌కు సహకరించిన ప్రతి ఒక్కరిపై చర్యలు



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని సర్వే నెంబర్ 177/1లోని 5 ఎకరాలు, సర్వే నెంబర్ 177/2లో 4.17 ఎకరాల భూమి గ్రామానికి చెందిన ఎండి. యూసుపోద్దిన్ పేరుతో ఉంది. సదరు పట్టాదారు యూసుపోద్దిన్ 11 సంవత్సరాల క్రితం మరణించగా వారి కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో నివాసముంటున్నారు. ఇది గమనించిన కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్థానిక తహశీల్దార్ కార్యాయలంలోని అధికారులతో కుమ్మకై చనిపోయిన స్థానంలో ఎండి. అబ్రహం అనే వ్యక్తిని తీసుకువచ్చి యూసుపోద్దిన్‌గా నకిలి ఆధార్ సృష్టించి సర్వే నెం 177/1లోని 5 ఎకరాలను మాదరబోయిన నర్సింహులుకు, సర్వే నెం 177/2లోని 4.17 ఎకరాల భూమిని మంద మహేశ్వరికి విక్రయించినట్లు డ్యాకుమెంట్లు సృష్టించి ఈనెల 11న రిజిస్ట్రేషన్ చేయించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏలూరు రాంరెడ్డి తహశీల్దార్ కార్యాలయంలో విచరణ అడగగా గతంలో ఆర్‌ఐ ఇచ్చిన పంచనామా ప్రకారం రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తప్పుడు సమాచారం ఇచ్చి వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని అదే విధంగా ధరణి ఆపరేటర్‌ను విధుల నుండి తొలగించడం జరిగిందని తెలిపారు. ఈ భూ వ్యవహారంలో ఎంత మంది ఉన్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇట్టి విషయంపై స్థానిక ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్యకు కూడా ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఏలూరు రాంరెడ్డి తెలిపారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల అవగాహన



**ప్రజాపక్షం/యాదాద్రి** : వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలకు రెండవ విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ఓపీఓల ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి అదనపు కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా అర్థం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పిఓలు, ఏపీఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్లు నర్సిరెడ్డి, హరినాథ్ రెడ్డి, పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్‌డిఓ కృష్ణా రెడ్డి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, ఎలక్షన్ సిబ్బంది శ్రీకాంత్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఆంధ్రకు వెళ్లే నీటిని ఆపాలి

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** తెలంగాణలో నెలకొన్న సమస్యలపై తెలంగాణ అభివృద్ధి గురించి పార్లమెంటులో మాట్లాడేందుకు బిజెపి ఎంపీలకు ధైర్యం లేదని కాంగ్రెస్ ఎంపీలకు దమ్ము లేదని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరిలోని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న తెలంగాణ ప్రజలలో వ్యతిరేకత మూట కట్టుకుందని అన్నారు. నేటి విషయమై తెలంగాణకు రావాల్సిన నీటిని రాకుండా నీరు నాగార్జునసాగర్ కుడి కాల ద్వారా ఆంధ్రకు తరలిపోతున్నాయి అన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ మాజీ చైర్మన్ పెంట నరసింహులు, మాజీ జెడ్పీటిసి బీరు మల్లయ్య, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు పుట్టా వీరేష్ యాదవ్, మండల అధ్యక్షుడు జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభు భక్తాంజనేయ స్వామి ఆలయంలో క్షీరాదివాసం

**ప్రజాపక్షం/ హాలియా:** హాలియాలోని శ్రీ స్వయంభు భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్స వాలలో భాగంగా మూడో రోజు స్వామివారికి క్షీరాది వాసం కార్యక్రమం నంది వెలుగు శ్రీ బాలాజీ గురుకుల్, త్రీశతాదిక ప్రతిష్టాచార్యుల, రేపల్లె బృందం ఆధ్వర్యంలో శుక్రవారం. ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్షీరాదివాసం, పంచగా వ్యాధివాసం, దాన్యాధివాసం, పంచయా శాదివాసం నిర్వహించారు రాత్రి జల్దా విశ్వనాథ్ జయ రాములచే హరికథ గానం ఏర్పాటు చేశారు. క్షిరాధివాసానికి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారికి పాలతో అభిషేక నిర్వహించారు. స్వామివారికి పాలు ,ధాన్యం తీసుకువచ్చారు. నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సురభి రాంబాబు ఆధ్వర్యంలో వారి సంఘం తరపున రూ.25116 స్వచ్ఛందంగా విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు, గౌరవాధ్యక్షులు కాకునూరి నారాయణ గౌడ్, పారిశ్రామిక వెత్త చిట్టిపోలు యాదగిరి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ప్రముఖులు ఎడవల్లి నరేందర్ రెడ్డి, కుందూరు వెంకట్ రెడ్డి, కార్యదర్శి వర్కాల సుధాకర్ రెడ్డి, కోశాధికారి రేపాల వెంకన్న, పేలపూడి బాలకృష్ణ,గౌని రాజా రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## హరికృష్ణపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం



**ప్రజాపక్షం/దేవరకొండ;** యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని ఎంఎల్‌ఏ అనుచరుడు కిన్నెర హరికృష్ణపై ఏబిఎన్ ఆంధ్రజ్యోతి ఛానల్ చేసిన ఆరోపణలు అవాస్తవమని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముకురోజు రాజు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ చందంపేట మండలంలోని 4 గ్రామాల మాజీ సర్పంచ్‌లు తమ గ్రామంలో 2022/2023 సంవత్సరంలో పల్లె ప్రకృతి వనాలు, బృహత్ ప్రకృతి వనాల పనులకు సంబందించిన బిల్లులు వారి పదవి కాలంలో ఉన్నప్పుడు పనిచేసిన వాటికి ఎంబి ద్వారా వారికి చెక్ పవర్ ఉన్నందున కొంత మేరకు బిల్లులు తీసుకున్నారని. అనంతరం మిగిలిన పెండింగ్ బిల్లులు గత ప్రభుత్వం విడుదల చేయలేదని కాలక్రమేనా వారి పదవి కాలం పూర్తయిన తర్వాత గ్రామ పంచాయతీ ఖాతాలో బిల్లులు జమ చేస్తే కొత్తగా ఎన్నికైన పాలక వర్గం, సర్పంచ్‌లు తమకు ఇవ్వరని భావించి చట్టపరంగా ఎంబి రికార్డులు ఉన్నందున మాజీ సర్పంచ్‌లు కిన్నెర ట్రేడర్స్ ద్వారా వారికి బిల్లులు చెల్లించాలని ఎంపిడివో కి వ్రాత పూర్వకంగా మాజీ సర్పంచ్‌లు వినతి పత్రం అందజేశారు. ఈ విలేకరులు సమావేశంలో దేవరకొండ, చింతపల్లి, చందంపేట, కొండమల్లేపల్లి యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుల మంగ్యానాయక్, ఇస్మాయిల్, సుజిత్, చరణ్, మోతిలాల్, శేఖర్, రసీల్ ఉన్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా వెంకటేష్


ప్రజాపక్షం/దేవరకొండ; ఈనెల 19, 20 తేదిలలో జరిగిన ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా 45వ మహాసభల్లో నియోజకవర్గంలోని పిఏపల్లి మండలం దుగ్యాల గ్రామానికి చెందిన బుడిగ వెంకటేష్‌ను జిల్లా ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం వెంకటేష్ ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శిగా పనిచేస్తున్నారు.


# 'ఆ వెంచర్‌లో' .. అంతా మాయ!

-మున్సిపాలిటీలో పంచాయతీ పేరుతో అనుమతులు
-ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి
-విచారణ జరిపితే అనేక విషయాలు వెలుగులోకి..









ప్రజాపక్షం/ఖమ్మం : రియల్ వ్యాపారులు వెంచర్లు వేసి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారు. వైరాలో ఒక రియల్ ఎస్టేట్ వెంచర్ అనుమతులు మొత్తం డొల్ల అని మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత వెంచర్ వేసి పంచాయతీ పేరుతో అనుమతులు తీసుకున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. డిటిసిపి లే అవుట్ ప్రకారం అనుమతులు తీసుకోవాల్సి ఉండగా గ్రామ పంచాయతీ సోమవరం ఈవోగా పనిచేసిన ఉద్యోగి ద్వారా అనుమతులు తీసుకుని వెంచర్ ఏర్పాటు చేశారని తెలుస్తుంది. 2018 ఆగస్టు రెండున వైరా మున్సిపాలిటీ ఏర్పాటు చేశారు. అప్పటి వరకు సోమవరం గ్రామ పంచాయతీగా ఉండి మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత బ్రాహ్మణపల్లి సమీపంలోని వ్యవసాయ భూమిలో రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు చేశారు. వైరా మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత రియల్ ఎస్టేట్ వెంచర్‌ను ఏర్పాటు చేసినప్పటికీ మున్సిపాలిటీ అనుమతులు తీసుకుంటే అదనపు ఖర్చు అవుతుందని భావించిన సదరు రియల్ వ్యాపారి రియల్ వెంచర్ ఏర్పాటుకు ముందే సోమవరం గ్రామ పంచాయతీ వద్ద అనుమతులు తీసుకున్నట్లు రికార్డులు సృష్టించారు. మున్సిపాలిటీ ఏర్పాటుకు మూడు నెలల ముందు పంచాయతీ అనుమతులు తీసుకున్నట్లు చూపించి వ్యాపారాలు నిర్వహించారు. స్థానిక ఎనిమిదవ వార్డులో ఉన్న ఈ వెంచర్‌కు సంబంధించి ఇప్పటికి మున్సిపాలిటీ వద్ద ఎటువంటి రికార్డులు లేవు. అనుమతులు ఇచ్చిన ప్రభుత్వపరంగా అనుమతులు పొంది ఉంటే రికార్డులు ఏమయ్యాయన్న ప్రశ్నకు సమాధానం లేదు. వెంచర్ అనుమతుల రికార్డు మాయం చేయడం వెనక పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. జిల్లా అధికారులు ఈ వెంచర్‌కు సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ జరిపితే అనేక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అనుమతులు ఇచ్చింది ఎవరు, ఎలా ఇచ్చారు, వెంచర్ ఏర్పాటు కాకముందే ఇచ్చిన అనుమతులకు సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఇందులో స్థలాలు కొనుగోలు చేసిన వారు కోరుతున్నారు.

## కోడిపందాల స్థావరాలపై పోలీసులు దాడి

ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు మండలం పేరువంచ శివారు గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పక్కన గల ఖాళీ స్థలంలో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో సమాచారం మేరకు పేకాట స్థావరాలపై ఎస్సై హరిత ఆధ్వర్యంలో దాడి నిర్వహించి, ఎనిమిది మోటార్ సైకిళ్ళు, రెండు కోడిపుంజులు, కోడి కత్తులు, మూడు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకోగా రూ. 1400 రూపాయలు ఇద్దరు వ్యక్తులను ఆధీనంలో తీసుకోవడం జరిగిందని, మరి కొంతమంది పరారీలో ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ విషయమై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## మున్సిపాలిటీ పన్నులు చెల్లించండి



ప్రజాపక్షం/వైరా: మున్సిపాలిటీలో పన్నులను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రజలను వైరా మున్సిపాల్ కమిషనర్ చింతా వేణు కోరారు. శుక్రవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని మదిర రోడ్డులో డోర్ టు డోర్ పన్ను వసూలు కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ చింతా వేణు పలు షాపుల నిర్వాహకులతో మాట్లాడి మున్సిపాలిటీ పన్నులు కట్టించారు. ఈ సందర్భంగా కమీషనర్ చింతా వేణు మాట్లాడుతూ ప్రజలందరూ మున్సిపాలిటీకి చెల్లించాల్సిన పన్నులను సకాలంలో చెల్లించి మీ అందరూ చేయూతతో మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అందరూ కలిస్తేనే అభివృద్ధిలో ముందుకు పోతామని అన్నారు. ఇప్పటికే పలు వార్డుల్లో మున్సిపాల్ సిబ్బంది పన్నులు వసూళ్లకు కార్యక్రమాన్ని ప్రారంభించారని, ఇంటింటికి పన్నుల కార్యక్రమంలో భాగంగా వచ్చిన మున్సిపాల్ అధికారులకు పన్నులు చెల్లించి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైరాలో క్షుద్ర పూజలు కలకలం



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ ఇందిరమ్మ కాలనీ సమీపంలో పంట చేనులో క్షుద్ర పూజలు కలకలం రేపింది. దీంతో స్థానిక రైతులు భయ భ్రాంతులకు గురయ్యారు. అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు పంట చేనులో పూజలు నిర్వహించి భూమిలో పాతిపెట్టారని దీంతో భయ భ్రాంతులకు గురయ్యామని రైతులు తెలిపారు. ఇందిరమ్మ కాలనీ ప్రక్కన ఉన్న ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని అన్నారు. సంఘటనపై విచారణ చేపట్టాలని స్థానిక రైతులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి భూమిలో పాతిపెట్టిన క్షుద్ర పూజలకు వాడిన వస్తువులను తీసివేశారు.

## ఆత్మ స్థైర్యంతో ఉండండి

విద్యార్థులకు అదనపు కలెక్టర్ సూచన



ప్రజాపక్షం/పెనుబల్లి: మండల పరిధిలోని కస్తూరిబా పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ శుక్రవారం పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలను జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించి, తనిఖీ చేయాలని ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పాఠశాలలను జిల్లా అధికారులు పరిశీలిస్తున్నారు. అందులో భాగంగా ఆమె శుక్రవారం ఈ పాఠశాలను సందర్శించి మార్చి, ఏప్రిల్ నెలలో జరగనున్న పదవ తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని, మనో బలాన్ని నింపుకుని ఆత్మ స్థైర్యంతో పరీక్షలు హాజరు కావాలని ఆమె విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. పరీక్షల సమయంలో భయం, ఆందోళన అవసరం లేదని సూచించారు. అదే విధంగా విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయులకు సైతం పిల్లల మనస్తత్వాలను గుర్తించి వారి మనసులో ఉన్న భయాందోళలను తొలగించి, పాఠాలు బోధించాలని, పరీక్షలకు మానసికంగా సిద్ధం చేయాలని ఆమె తెలిపారు. విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తమ పిల్లలు చదువుకునే విధానాన్ని గమనిస్తూ ఉండాలని, భయపడకుండా పరీక్షలకు హాజరయ్యేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అన్నపూర్ణ, ఎంపిఓ ఉపేంద్రయ్య, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, వ్యవసాయ అధికారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాటేపల్లి సరస్వతికి నివాళి



ప్రజాపక్షం/వైరా: వైరాలో కాటేపల్లి రామకృష్ణ భార్య కాటేపల్లి సరస్వతి ఇటీవల మరణించారు. శుక్రవారం జరిగిన సరస్వతి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కాపా మురళీకృష్ణ సరస్వతి చిత్రపటానికి నివాళులు అర్పించి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి చెందిన సరస్వతి నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి అందించిన సర్టిఫికెట్‌ను లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు అందజేశారు. నివాళులు అర్పించిన వారిలో జీవస్ట్ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, లగడపాటి ప్రభాకర్‌రావు,గజ్జల కృష్ణమూర్తి,కాటేపల్లి నవీన్,కాటేపల్లి కిరణ్, కాటేపల్లి విజయ్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సరోత్తమ్ రెడ్డిని గెలిపించండి



ప్రజాపక్షం/వైరా: ఈ నెల27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న భారతీయ జనతా పార్టీ అభ్యర్థి నల్గొండ, ఖమ్మం , వరంగల్ ఉమ్మడి జిల్లాల అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డిని గెలిపించాలని తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల ఇంచార్జి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. వైరాలో పొంగులేటి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న కాలంలో దేశం మొత్తం బిజెపియే అని అన్నారు. రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఏ మొహం పెట్టుకొని ప్రజల వద్దకు వెళతారని, గత ప్రభుత్వం బాటలోనే ఈ ప్రభుత్వం కూడా నడుస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు పులి పురుషోత్తంరెడ్డి ఒకట నెంబర్‌పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, వైరా పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ, ఇవివి.రమేష్, వాకదాని పుల్లారావు యాదవ్, సన్నె ఉదయ్‌ప్రతాప్, కొప్పూరి నాగేశ్వరరావు, మున్నా రవికుమార్, నంబూరి రామలింగేశ్వరరావు, గుత్తా వెంకటేశ్వరరావు, వేల్పుల సుధాకర్, నరుకుల్లా వెంకటేశ్వరరావు, దుద్దుకూరి కార్తి, ఏపూరి శ్రీనివాస్, దోసపాటి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణం తనిఖీ



ప్రజాపక్షం/పెనుబల్లి: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ శుక్రవారం పెనుబల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేసి యూరియా స్టాక్ పరిశీలించారు. ఈ పాస్ యంత్రాల ద్వారా పారదర్శకంగా యూరియా విక్రయం జరగాలని అన్నారు. ప్రతి మండలంలో యూరియా స్టాక్ ను రైతులకు అందుబాటులో పెట్టామని, ఎక్కడా కొరత లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎర్ర బంజర గ్రామంలో పర్యటించిన అదనపు కలెక్టర్ రైతులతో ముచ్చటించారు. రైతులు సాగు చేస్తున్న పంట వివరాలు, వస్తున్న దిగుబడి, మద్దతు ధర, సన్న వడ్లకు బోనస్ వివరాలు అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఆయిల్ పామ్, ఇతర హార్టికల్చర్ పంటలతో రైతులకు వచ్చే అదనపు లాభాలను రైతులకు వివరించారు. అనంతరం పెనుబల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం అందిస్తున్న సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణను పరిశీలించారు. సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవడంలో గల లాభాలను అదనపు కలెక్టర్ బాలికలకు వివరించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలను వినియోగించుకోండి



ప్రజాపక్షం/వైరా: వైరాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదో తరగతి పాస్ అయ్యే విద్యార్థిని, విద్యార్థులు ఉపయోగించుకోవాలని, స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నవీనజ్యోతి కోరారు. కళాశాలలోని నిర్వహించిన వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రచార గోడపత్రికను ఆవిష్కరిస్తూ మండలంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో చదివే విద్యార్థిని, విద్యార్థులకు పదో తరగతి హాల్‌టికెట్‌ను భద్రపరిచే ఒక కవర్‌ను ఉచితంగా అందజేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని, అదేవిధంగా కళాశాల పరిధిలోని అన్ని హైస్కూల్‌లో కూడా తమ కళాశాల తరపు నుంచి అధ్యాపకులు వెళ్లి కళాశాలలో కోర్సులు వివరాలు తెలియజేశారని తెలిపారు. తమ కళాశాలలో ఎంపిసి, బైపిసి, సిఈసి, హెచ్‌ఈసి(ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం), వృత్తి విద్య కోర్సుల్లో ఏఈటి, ఎంఈ కోర్సులు ఉన్నాయని తెలుపుతూ తమ కళాశాలలో అంకితభావం గల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఉన్నారని, పదోతరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులు అత్యుత్తమ గ్రేడ్‌తో ఉత్తీర్ణత కావాలని తమ కళాశాల నుంచి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు